Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 245 25 శుక్రవారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00



2 లో

# ఉద్యోగ సంఘాల జెఏసితో సిఎం భేటీ

## పలు అంశాలపై ప్రతినిధులతో సిఎం చర్చ

## తెలంగాణలో మోసపోయామని చెప్పండి

### మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను ఓడించమనండి

### హామీలు ఇచ్చి మోసం చేసారని తెలపండి

### ఆదిలాబాద్ సభలో కెటిఆర్ పిలుపు

**ఆదిలాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**


తెలంగాణలో మోసపోయామని, మహారాష్ట్రలో చెప్పి కాంగ్రెస్‌ను ఓడించాలని సరిహద్దు గ్రామాల ప్రజలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఈ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ లుచ్ఛగాళ్లకు ఓటేయొద్దని మహారాష్ట్రలో ఉన్న బంధువులకు, దోస్తులకు గట్టిగా చెప్పండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నవంబర్‌లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆదిలాబాద్ వాళ్లకు అక్కడ చుట్టాలు, దోస్తులు ఉంటారు. కాంగ్రెస్ లుచ్ఛగాళ్ల సంగతి వారికి తెలియజెప్పండి.. మేం మోసం పోయాం.. మీరు మోసపోకండి అని చెప్పండి. రైతు భరోసా, తులం బంగారం, పెన్షన్లు, స్కూటీలు అని కథలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. ఈ కాంగ్రెస్ కు ఓట్లేస్తే మళ్లా మోసం జరుగుతదని గట్టిగా చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఈ పోరాటం ఈ రోజుతో ఆగిపోయేది కాదు. ఈ ఆదిలాబాద్ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ముందుంది. బోరాజ్ చెక్ పోస్టు వద్ద వంటావార్పు చేస్తే నేనొచ్చాను. ఇవాళ ఆదిలాబాద్‌లో అగ్గి రాజుకుంది. ముఖ్రా కే గ్రామం వద్ద ఆగి సర్పంచ్ మీనాక్షిని పలుకరించాను. రైతులంతా కలిసి పోస్టు కార్డులు కొన్నారు.



మిగతా 2 లో

## ఎపి పాలనలో ఎఐ వినియోగం: లోకేశ్

**ముంబయి,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**



ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌తో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ముంబయిలో భేటీ అయ్యారు. ఏపీ పాలనా వ్యవహారాల్లో వేగవంతమైన, మెరుగైన సేవలకు ఏఐ టెక్నాలజీని వినియోగించుకోనున్నట్లు మంత్రి లోకేశ్.. జెన్సన్‌కు వివరించారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీకి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన జెన్సన్.. రానున్న రోజుల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా అంతర్జాతీయంగా ఎలాంటి విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయో వివరించారు. స్పీచ్ రికగ్నిషన్, మెడికల్ ఇమేజింగ్, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఏఐ వినియోగానికి అవసరమైన కంప్యూటింగ్ పవర్ టూల్స్, అల్గారిథమ్‌లను ఎన్విడియా అందిస్తోందని వెల్లడించారు.



మిగతా 2 లో

## వెట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్‌లు ఇందుకు సంబంధించిన చెక్ ను అందజేసారు. దీనికి స్పందిస్తూ..వారికి సిఎం రేవంత్ అభినందనలు తెలిపారు.



## వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

### రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**



దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు.

తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# కుటుంబం అంతా జగన్..మాయ !

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ధి అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కడే అభివృద్ధి అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు. తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పాలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్‌ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు.ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితు రాలైన చెల్లి వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ

మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు. అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్‌డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్‌కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్‌డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటానంటున్నారు. గిఫ్ట్‌డీడ్‌లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే.. జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

# ఉద్యోగ సంఘాల జెఎసితో సిఎం భేటీ

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,అక్టోబర్24 (తెలంగాణ సమాజం):**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఏసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

# తెలంగాణలో మోసపోయామని చెప్పండి

మొదటి పేజీ తరువాయి

రుయ్యాడ గ్రామంలో రైతుల మీద కేసులు పెట్టారని తెలిసింది. రుణమాఫీ మోసాన్ని నిరసిస్తూ దిష్టిబమ్మ కాలపెడితే కేసులు పెట్టారు. వాళ్లను జైల్లో పెడుతారట.. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు. మీ కోసం మేం జైలుకు వెళ్తాం.. మీరు ఇదే విధంగా మాకు శక్తినివ్వండి.. కాంగ్రెస్ నాయకులతో మేం కొట్లాడుతాం.. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో కొట్లాడినట్టే రేపు కూడా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

మొదటి పేజీ తరువాయి

పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రానీయకుండా ఇబ్బంది పెట్టాడని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు.

# కొనుగోళ్ల కోసం సోయా రైతుల ఆందోళన

**ఆదిలాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

తేమ పేరిట సోయా పంటను కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ రైతులు ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలుపుతూ అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రాధిక మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. బేల సబ్ మార్కెట్ యార్డులో కొనుగోళ్ల కోసం సొసైటీ అధికారులు బుధవారం నుంచి గ్రామాలవారీగా సోయా కొనుగోళ్ల కోసం షెడ్యూల్‌ను ప్రకటించారని తెలిపారు. దీంతో సోయా పంటను తీసుకొచ్చామని పేర్కొన్నారు. కానీ, మార్కెట్ యార్డులో సొసైటీ అధికారులు తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోలుకు నిరాకరించారని మండిపడ్డారు. మార్క్‌ఫెడ్ అధికారులు భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# శ్రీశైలానికి వరదప్రవాహం

## నాలుగు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల

**శ్రీశైలం,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. గురువారం ఉదయం ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 41,590 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 28,92 క్యూసెక్కులు వరద వస్తున్నది. అలాగే సుంకేశుల నుంచి 1,18,776 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తున్నది. కాగా, సాయంత్రం వరకు రిజర్వాయర్‌కి 1,89,328 క్యూసెక్కుల నీరు ఇన్‌ఎ÷-లో వచ్చి చేరుతున్నది. ఈ క్రమంలో నాలుగు గేట్లను ఎత్తి 1,12,800 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 9127 క్యూసెక్కులు, ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా మరో 96,600 క్యూసెక్కుల వరద సాగర్ వైపు పరుగులు తీస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం నీటి నిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉందని అధికారులు వివరించారు.

# గుర్త డయేరియా మరణాలను కప్పిపుచ్చారు

## గ్రామాల్లో ఆనాటి పరిస్థితులు ఇప్పడు కానరావడం లేదు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ జగన్

**విజయనగరం,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గురువారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. డయేరియా బాధితులను పరామర్శించారు. గతంలో వైసీపీ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చి గ్రామాలను సస్యశ్యామలంగా తీర్చుదిద్దామని.. ఈ రోజున పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఒకసారి గమనించాలని జగన్ అన్నారు. ఆ రోజు ఏ గ్రామానికి వెళ్లినా సచివాలయాలు కనిపించేవని, వివిధ శాఖలకు సంబంధించి పనులు చేయించామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్వరాజ్యం కనిపించేదన్నారు. గుర్ల గ్రామంలో డయేరితో 14 మంది చనిపోయారన్న వాస్తవాన్ని కూడా ఈ ప్రభుత్వం అంగీకరించలేని పరిస్థితిలో ఉందని, కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని జగన్ విమర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతుండగా ప్రజల్లో గందరగోళం చెలరేగింది. దీంతో జగన్ ఎంత సర్ది చెప్పినా వారు వినకపోవడంతో ప్రజలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రెస్‌మీట్‌లో మీడియాతో మాట్లాడాలా.. వద్దా... అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు, పోలీసులపై మండిపడ్డారు. తనకు తానే ప్రతిపక్ష హోదా ఇచ్చుకున్న జగన్.. లేని ప్రతిపక్ష నేత హోదాను ఉన్నట్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే స్థానిక వైసీపీ నేతలు సర్ది చెప్పడంతో జగన్ మళ్లీ మీడియాతో మాట్లాడారు. తన తల్లి, చెల్లి ఫోటోలు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రతి ఇంట్లో కుటుంబ కలహాలు ఉంటాయని జగన్ అన్నారు. గ్రామ స్వరాజ్యం ఎంత పతనమైందో గుర్లను చూస్తే అర్థమవుతుందని, మృతుల సంఖ్యను కూడా దాచిపెడుతున్నారని ఆరోపించారు. గుర్ల మండలంలో డయేరియాతో మొత్తం 14 మంది మృతి చెందారన్నారు. ఒక్కొక్క కుటుంబానికి వైసీపీ తరఫున రెండు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవటానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని జగన్ ఆరోపించారు.

# జగన్‌కు ఆనాడు లేని ప్రేమ ఇప్పడే ఎందుకు వచ్చిందో

## గుర్ల డయేరియాపై విచారణ జరుగుతోంది: అనిత

**విజయనగరం,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

గుర్ల డయేరియా పరిస్థితిపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. మరణాలపై విచారణ సాగుతోందని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కి సడన్‌గా ప్రజల మీద ప్రేమ పుట్టడం ఆశ్చర్యకరమని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చాలామంది డయేరియాతో చనిపోయిన జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఒక్కరిని కూడా ఎందుకు పరిమర్శించలేదు? ఎందుకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు? అని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డయేరియా ప్రబలిన దగ్గర నుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. డయేరియా ప్రబలైన తర్వాత మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. వారు ఎలా చనిపోయారనే విషయంపై విచారణ జరుగుతుందని తెలిపారు. బోర్లలో బ్యాక్టీరియా ఉన్నందున ట్యాంక్‌ల ద్వారా వాటర్ సరఫరా చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలతో గత మూడు రోజులనుంచి కొత్త కేసులు నమోదు కాలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకుల తీరుతో అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం వహించారని హోంమంత్రి అనిత మండిపడ్డారు. వాటర్ పైప్ లైన్‌లు మురుగు నీటి కాలువల్లో ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త మీద మాత్రం పన్ను వేసింది కానీ చెత్త ఎత్తలేదని విమర్శించారు. జగన్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హూద్ హుద్ నుంచి చూస్తున్నామని? కానీ ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని బోర్‌వేల్స్, అన్ని వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. గత ఐదేళ్లలో ఒక్క వాటర్ ట్యాంక్‌లో కూడా క్లోరినేషన్ జరగలేదని హోంమంత్రి అనిత చెప్పారు. గ్రామ పంచాయతీల నిధులు కూడా జగన్ దోచుకున్నారని విమర్శించారు.

# ఉద్యోగుల సమస్యలపై కేబినేట్ సబ్ కమిటీ

## సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షుడిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా.. కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటించ నున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చర్చిస్తుందని సీఎం తెలిపారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

# బాణాసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

## జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన ్ర÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్‌ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# పెరిగిన శ్రీశైలం హుండీ ఆదాయం

**శ్రీశైలం,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి హుండీ ద్వారా ఆదాయం భారీగా సమకూరింది. ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. చంద్రావతి కల్యాణ మండపంలో పటిష్టమైన భద్రత, నిఘా మధ్య ఆలయ అధికారులు సిబ్బందితోపాటు శివసేవకులు ఉభయ దేవాలయాలు, పరివార దేవాలయాల హుండీలను లెక్కించారు. గత 28 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో రూ.2,58,56,737 ఆదాయంగా వచ్చినటు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే, 379 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 8.80 కేజీల వెండి ఆభరణాలు సైతం లభించాయని పేర్కొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 25**

నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో తొగుట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి వారినీ దర్శించుకొని వారి ప్రవచనాన్ని విని సత్యనారాయణ స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్,మాజీ సర్పంచ్ సంగప్ప,శ్రీనివాస్ నాయకులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ (తెలంగాణ సమాజం ప్రతినిధి) అక్టోబర్ 25**

మనూర్ మండల కేంద్రానికి చెందిన సుగుణమ్మ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 14,500 రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, తాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్ మాజీ సర్పంచులు సంగప్ప, పండరి, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు మన్నాన్, అంబదాస్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# మానవతా దృక్పథంతో పదివేల రూపాయల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం తెలంగాణ సమాజంలో అక్టోబర్ 24**

మానవతాదృక్పథంతో సొంత ఊరు వెళ్తున్న దాసరి రమాదేవి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదివేల రూపాయలు చెక్కును అందజేశారు.మతిస్థిమితం నుంచి కోలుకున్న దాసరి రమాదేవి, తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులతో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పొంగులూరు గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు గల దాసరి రమాదేవి మతిస్థిమితం లేకుండా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా, పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కు ఆమెను అప్పగించగా,గత రెండున్నర సంవత్సరాలుగా బాగోగులు చూస్తూ చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం కోలుకొని కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా,కుటుంబ సభ్యులను సంప్రదించి ఇప్పుడు సొంత ఇంటికి తీసుకు వెళుతున్నారని అన్నం ఫౌండేషన్ స్థాపకులు అన్నం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కువివరించారు.దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారితో మాట్లాడి కుటుంబం నేపథ్యం వివరాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల చెక్కును అందజేశారు.మతి స్థిమితం కోల్పోయిన సమయంలో చికిత్స అందించి, మా కుటుంబ సభ్యులతో నన్ను చేర్చిన అన్నం ఫౌండేషన్ కు, మానవతా దృక్పథంతో సహకారం అందించిన జిల్లా కలెక్టర్ కుదాసరి రమాదేవి, ఆమె కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారుఅన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నం శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.





# మండలంలో గ్రామీణాభివృద్ధి లైవిలివుడ్ కేంద్ర బృందం పర్యటన





**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

చెన్నారావుపేట మండలంలో ఎల్లయ్య గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లివుడ్ మానిటరింగ్ టీం సుబ్రహ్మణ్యంరెడ్డి జయప్రకాష్ లు పర్యటించి, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ఏ విధంగా వినియోగించుకుంటున్నారో గ్రామ సంఘం మహిళలను, లబ్ధిదారులను, అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొదటగా ఎల్లయ్యగూడెం, రెండవ గ్రామం లింగాపురం లో పర్యటించిన టీం సభ్యులు మహిళా సంఘాల ద్వారా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పొందుతున్న వివిధ పథకాలను అడిగి తెలుసుకోవడం జరిగింది, బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు, బీమా సేవలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు లబ్ధి పొందిన సభ్యులచే ముచ్చటించడం జరిగినది, కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్య రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు , ఆర్థికంగా ఎదిగిన తీరు, ప్రశంసనీయమని, మానవియ కోణంలో ఒకరి కోసం అందరూ సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని, తెలిపారు, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పూర్తిస్థాయిలో సాధించడంలో ,సంగాల మహిళలు క్రియాశీలకంగా పనిచేసారని కొనియాడారు, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ఏవెన్యూ ప్లాంటేషన్, ఎమ్ఐ ట్యాంక్ కార్యక్రమాలు, ఎస్సారె-స్పీ కెనాల్, ఆయిల్ ఫామ్, మొదలగునవి ఫీల్డ్ విజిట్ చేసి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రశంసించారు,రెండు గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి చెన్నారావుపేట మహిళలు ఆర్థిక అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవడంలో, చురుకైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు, మహిళలు మానవీయ కోణంలో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని, అధికార బృందం ఉపాధి హామీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది మంచి సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు మీ టీం సాధించాలని కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి శ్రీవాణి డిఆర్డిఓ కార్యాలయం నుండి లైసెనింగ్ పర్సన్ సుధాకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత సుజాత మంజుల కట్టయ్య, ఉపాధి హామీ సిబ్బంది సురేందర్, టీ ఏ,సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు తిరుపతి వివోఏలు రెండు గ్రామాలలో గ్రామాట్కక్య సంఘం అధ్యక్షులు మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సికింద్రాబాద్ లోని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారుల సమావేశంలో

## పాల్గొన్న ఖమ్మం పార్లమెంటు సభ్యుల రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం తెలంగాణ సమయం**

**బ్యూరో అక్టోబర్ 24**

సికింద్రాబాద్ లోని రైల్వే నిలయంలోసౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మరియు పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి పాల్గొన్నారు.రఘురాం రెడ్డి తమ పార్లమెంట్ పరిధిలోని ఉభయ జిల్లాలకి చెందిన పలు రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు ముఖ్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రతిపాదించిన డోర్నకల్ టు మిర్యాలగూడ రైల్వే లైన్ మరియు డోర్నకల్ టు గద్వాల రైల్వే లైన్ ఖమ్మం జిల్లా ప్రజలకి మరి ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులకు అన్యాయం జరుగుతుంది అని వాదించారు. ఈ ప్రాంత రైతులు ఇప్పటికే ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారులు 365%ఖ% 365 బి మరియు నాగపూర్ అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే సీతారామ లెఫ్ట్ కెనాల్ భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లాంటి ప్రాజెక్టులకు తమ భూమిని దారా దత్తం చేశారు . డోర్నకల్ టు విజయవాడ 3వ రైల్వే లైన్ కూడా ప్రారంభమైంది .దీనికి తోడుగా డోర్నకల్ టుమిర్యాలగూడ వయా పాపటపల్లి రైల్వే లైన్ అవసరం ఇంతవరకు ఉపయోగపడుతుంది అని సమీక్షించాల్సిందిగా కోరారు, ఈ రైల్వే లైన్ వల్ల పేద మధ్యతరగతి సన్నకారు రైతులు తమ భూమిని కోల్పోవడం తప్ప గొప్పగా ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అవసరం ఉన్న డోర్నకల్ ,మన్నెగూడెం, అబ్బాయి పాలెం,మరిపెడ మోతే ద్వారా విష్ణుపురం అనగా మిర్యాలగూడెం వరకు రైల్వే లైన్ వేయాలని రఘురామిరెడ్డి గట్టిగా ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకి గౌరవ వరంగల్ మరియు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు తెలిపారు.రఘురాం రెడ్డి తమ ఈ ప్రతిపాదానను



సంబంధిత అధికారులతో పాటు గౌరవ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి కూడా తెలియజేసి ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా పాలేరు రైతులని కాపాడాల్సిందిగా కోరారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైను అవసరమైన డోర్నకల్, మరిపెడ,మోతే నుండి విష్ణుపురం వరకు నిర్మించాలని ప్రతిపాదించారు.ఈ కొత్త ప్రతిపాదిత రైల్వే లైన్ వరంగల్ మరియు సూర్యాపేట నల్గొండ జిల్లా వాసులకి ఎంతో ఉపయోగపడుతూ ప్రభుత్వానికి అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ల్యాండ్ ఎక్విజేషన్ ఖర్చు కూడా తగ్గుతుంది అని తెలియజేశారు

# ఏ.టి.సి.కోర్సులఅడ్మిషన్లకుఅక్టోబర్ 30 తుది గడువు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ

**172 సీట్లకు గాను గురువారం**

**నాటికి 53 సీట్లు ఖాళీ.. అదనపు కలెక్టర్**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో**

ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా, 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %ు% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్



టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %జూం://ఱ్ఱ్.వశ్రీఖఅస్త్రఖఙ.స్త్రశీజ.ఱఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో,బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి

## రాష్ట్ర గిడ్డంగుల శాఖ సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో అక్టోబర్ 24.**

అక్టోబర్ 28 న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినమును వేడుకను పురస్కరించుకుని కబడ్డీపోటీలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేస్తూ అక్టోబర్ 28,29,30 తెదీలలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి దయాకర్ రెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.



# ప్రజా సమస్యల పై నిత్యం అందుబాటులో భూక్య సురేష్ నాయక్

**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో అక్టోబర్ 24**

ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్ లో నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్.హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.ఈ రోజు ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్ లో పలు ప్రజా సమస్యలను స్థానిక ప్రజలు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా వారు ఖమ్మం రూరల్ మండల ఏం పి ఓ రాజారావు గారి దృష్టికి తీసుకెళ్లడం తో సెక్రెటరీ మద్దెల.రవి తో స్వయంగా వరంగల్ క్రాస్ రోడ్ కు వచ్చి ప్రజల సమస్యలైన పారిశుధ్యం, శానిటేషన్, లైట్స్, రోడ్ ల వెంట ఉన్న చెత్త, పలు సైడ్ డ్రెయిన్స్ శుభ్రం చేయుట గూర్చి మరియు ఇంటర్నల్ రోడ్స్ యొక్క ప్యాచ్ వర్క్స్,దోమల నివారణకు ఫాగింగ్ వంటి పలు సమస్యలను సెక్రెటరీ గారితో చెప్పి అన్ని సమస్యలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.వెంటనే స్పందించి ప్రజల సమస్యలను పూర్తి చేయిస్తానని హామి ఇచ్చిన ఖమ్మం రూరల్ మండల ఏం పీ ఓ రాజారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్



తెలంగాణ సమాజం

# పేద ప్రజల రక్తం తాగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్

**పుట్టగొడుగుల వెలుస్తున్న స్కానింగ్ సెంటర్లు స్కానింగ్ ల పేరిట రోగులను నిలువు దోపిడీ చేస్తున్న డాక్టర్లు ఒకరోగి ఆసుపత్రికి వెళ్లాలంటే కనీసం లక్ష రూపాయలు ఉండాల్సిందే స్కానింగ్ సెంటర్ లతో డాక్టర్లు కుమ్మక్కు అవుతున్నారని ప్రజల్లో తీవ్ర విమర్శలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు వారి ప్రైవేట్ హాస్పటల్లో కి రిఫర్ చేస్తున్న వైనం**

**నాగర్ కర్నూల్ తెలంగాణ సమాజం ప్రతినిధి,అక్టోబర్ 24**

డాక్టర్ అంటే ఒక దేవుడి తో సమానం పేద ప్రజల జీవితాలతో ప్రైవేట్ హాస్పిటల్ లోని కొందరు డాక్టర్లుఆటలాడుతున్నారు.కల్వకుర్తిలో ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలకు అడ్డు అల్పు లేకుండా పోయిందనీ అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ప్రైవేట్ హాస్పత్రిలోకి వెళితే పేషంట్ల జేబులకు చిల్లు పడటంతో పాటు వారు వేసే బిల్లులు చూస్తే గుండె జబ్బులు హార్ట్ ఎటాక్ వచ్చే విధంగా ఉంటాయి.హాస్పిటల్ లో చెల్లించే బిల్లుల కంటే బెడ్ చార్జీలే అధికంగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్ లపై విమర్శలు వస్తున్నాయి. ప్రజలు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లుగా కొనసాగుతూ ప్రజలకు వైద్యం అందించాల్సింది పోయి వారే పెద్ద పెద్ద కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ ఆస్పత్రి నిర్మించుకొని వారి ఆస్పత్రిలకు రోగులను రిఫర్ చేసుకుంటున్నారు.పేషెంట్ హాస్పిటల్ కు పేషంట్ పోయే విధంగా ఏదో ఒక రకంగా భయభ్రాంతులకు గురిచేసి వారి డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.నెలకు ఒకసారి గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో చూపించుకోవడానికి వెళు తుంటారు.అదే అదునుగా భావించిన డాక్టర్లు ప్రెగ్నెన్సీ స్కానింగ్ ల పేరిట ప్రతినెల గర్భిణీ స్త్రీల నుండి ముక్కు పిండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. కనీసం ఒక గర్భిణీ స్త్రీ కి నెల ఖర్చు గతంలో వందలలో ఉండేది, ప్రస్తుత కాలంలో ఆ వందలు పోయి వేల దాకా వచ్చింది, ప్రతి నెల స్కానింగ్ పేరిట గర్భిణీ స్త్రీల నుండి 1000 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇదే కాక లేనిపోని రోగాలను సృష్టించి రోగులను ఆసుపత్రికి వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేసి రిఫర్ పేరిట కమిషన్లకు కక్కుర్తి పడి హైదరాబాదులోని ఆసుపత్రికి తరలిస్తున్నారు.ఒక ఎమ్మారై స్కానింగ్ కి స్కానింగ్ సెంటర్ కి డాక్టర్లు చీటీ రాస్తారు.అనంతరం స్కానింగ్ చేసిన తర్వాత ఒక పేషెంట్ నుండి 5000 రూపాయల నుండి పైగా వసూలు చేస్తారు, అందులో 60% కమిషన్ డాక్టర్ కి ముట్ట చెప్తారని ప్రజల్లో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.మామూలు రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ప్రజలు ఆవేదనవ్యక్తపరుస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్ లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజల రక్తం తాగుతున్నారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ హాస్పిటల్ లో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తూ వైద్యాన్ని వ్యాపార మయంగా




చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.కనీస వసతులు ఉండట్లేదని ఆసుపత్రులలో ప్రధాన సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సాధించడం లేదన్నారు. డాక్టర్లు లేక, సిబ్బంది లేకపోయినా కేవలం డాక్టర్ సర్టిఫికెట్లు మాత్రమే చూపించి ప్రైవేట్ ఆసు పత్రిలో నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారు.కనీస వసతులు లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ ఎంపీలకు,పీఎంపీలకు,అంబులెన్స్ డ్రైవర్లకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను రప్పి ంచుకుంటూ ఇష్టం వచ్చిన రీతిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో ఏ పరీక్ష కు ఎంత ఫీజు వసూలు చేయాలి ఏ శస్త్ర చికిత్సకు ఎంత డబ్బులు చెల్లించాలని బోర్డులను ప్రదర్శించాల్సి ఉంటుంది.కానీ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య చికిత్స కోసం దేనికెంత చెల్లించాలని సూచించే బోర్డులు ఉండవు అసలు పెట్టరు. పుట్టగొడుగుల వెల్తున్న డయాగ్నస్టిక్స్,ఫిజియోథెరపీ, పాదాల జికల్ ల్యాబ్లు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తు న్నారన్నారు.వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయాలను గుర్తించి పట్టించుకోకపోవడం లేదన్నారు. కేవలం ఉన్నత అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఆ పరిధిలో మాత్రమే తనిఖీలు నిర్వహించి, తనిఖీలను కూడా అన్ని ఆసుపత్రుల్లో పూర్తి చేయకముందే నిలిపివేశారు.చాలా వరకు దొంగ చాటుగా ఈ వ్యవహారం నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల వారు ఊపిరి పీల్చుకుంటున్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నిబంధనలు పాటించని హాస్పిటల్ లను సీజ్ చేయాలని జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలు. వారి కుటుంబ సభ్యులు.ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యశాఖ అధికారులు చొరవ తీసుకొని ఇట్టి దోపిడీని ఆపాలని ఈ విధంగా దోపిడీకి పాల్పడుతున్న హాస్పిటల్ లపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని అధిక ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తున్న ఆసుపత్రులపై కూడా రహస్యంగా నిజ నిజాలు పరిశీలించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలని నాగర్ కర్నూల్ జిల్లాప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

## లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**మిర్యాలగూడ అక్టోబర్ 24 తెలంగాణ సమాజం ప్రతినిధి:**

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామం సమీపంలో 17వ తేదీన అవంతిపురం గ్రామానికి చెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (40) బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే హైదరాబాద్కు చికిత్స నిమిత్తం తరలించినప్పటికీ, బుధవారం ఉదయం చికిత్స పొందుతూ ఆయన మరణించారు. వృత్తిపరంగా ఫోటోగ్రాఫర్ గా సేవలు అందిస్తున్న నాగయ్య ప్రెస్ ఫోటోగ్రాఫర్ గానూ విశేషంగా సేవలందించారు. ఆయన అకాల మరణం పలువురిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.నాగయ్య మృతదేహానికి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగయ్య సాధారణ జీవనంలో ఉన్నా ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా తన సేవలను అందించారు. ఆయన మరణం మిర్యాలగూడ ప్రెస్ సమాజానికి తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు.ఈ ఘటనలో మీడియా సంఘాలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నాగయ్య సేవలను స్మరించారు.





# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఖబర్దార్ నాలుకను అదుపులో పెట్టుకొని మాట్లాడు

## -పిచ్చి మాటలు మాట్లాడితే కాంగ్రెస్ శ్రేణులు తరిమి కొడతారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్.

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 26.**

నాటి తెలంగాణ ఉద్యమంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేయగా తన తమ్ముడు రాజగోపాల్ రెడ్డి ఎంపీగా పార్లమెంట్లో తెలంగాణ కోసం కొట్లాడారని అలాంటి వారిపై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఖబర్దార్ వెంటనే క్షమాపణ చెప్పకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు నిన్ను బయట తిరగనివ్వరని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ హెచ్చరించారు.రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ వెంటనే క్షమాపణ చెప్పాలని నకిరేకల్ నియోజకవర్గ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ డిమాండ్ చేశారు.అలాగే ఆయన మాట్లాడుతూ సంస్కారం లేని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నీ బతుకు గురించి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలుసు అని చిరుమర్తి లింగ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ భూములను కేటాయింపు సహకరించింది లింగయ్య కాదా దీనికి ఏం సమాధానం చెప్తావు చెప్పు అని అన్నారు.నువ్వు ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఎవరు ఊరుకోరని వ్యక్తిగత దూషణలకు దిగితే బట్టలూడదీసి తంతారని అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచేలా కృషి చేస్తున్నారని ఎస్ ఎల్ బి సి ని పనులు పునరుద్ధరించి మూసి సుందరీకరణ ను చేయిస్తున్న వారిపై పరుష పదజాలం వాడటం సమంజసం కాదని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు బూతులలో పిహెచ్డి సంపాదించారని తుంగతుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన సిగ్గు రాలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ అన్న ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో దూసుకొని పోతుందని ఓర్వలేని తనంతో ఓడిపోయిన బాధతో పిచ్చి లేసి మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై మండిపడ్డారు.గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ పాలనలో



రాష్ట్రంలో దందాలు కొనసాగించి ఈరోజు పత్తిత్ మాటలు మాట్లాడటం సిగ్గులేనితనం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తుంగతుర్తి నియోజకవర్గం లో ఇసుక భూదందాలు చేయడంతో ప్రజలు చిత్తుగా ఓడించారని అన్నారు.ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మంత్రికి వెంటనే క్షమాపణలు చెప్పి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే మా కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్తారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జి రవీందర్ రెడ్డి ఎండి యూసుఫ్ సిహెచ్ రాజశేఖర్ వంటపాక నక్షస్తాన్ ఎన్ మహేష్ పి సతీష్ సూరి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

## నష్టపోయిన పంట పొలాలని అధికారులతో కలసి సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల

**వేములపల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి:**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పంట పొలాలని అధికారులతో కలసి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు జిల్లా కలెక్టర్ కి వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాము రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని రైతులకు ధైర్యం ఇచ్చారు అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో తమ్మడబోయిన అర్జున్ పుట్టల కృపయ్య సందీప్ నాయుడు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు





# సిగ్వి యాజమాన్యం ఖమ్మంలో ఉన్న డీఈసీ ని కావాలని ఒత్తిడి చేస్తుంది

**సిటీ మొత్తం ఒకే రేట్ కార్డు కావాలి యాజమాన్యంకొత్తవారినితీసుకొని పాతవారికి చెక్ పెట్టే విధంగా పాత వారిపై ఫైన్లు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తుంది ఐ డి సికావాలనే బ్లాక్ చేస్తుంది**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 24**

హైరింగ్ అనేది చాలా అడ్డగోలుగా తీసుకుంటాను సిటీలో రెండు కొంతమంది ఐడీసీ కావాలనే బ్లాక్.స్విగ్గి యాజమాన్యం ఖమ్మంలో ఉన్న డీఈస్ ని కావాలని ఒత్తిడి చేస్తూ కొంత మంది ఐడిస్ ని కావాలని బ్లాక్ చేస్తూ వాళ్ళ మీద ప్రెషర్ క్రియేట్ చేస్తున్నారు సిటీలో ఉన్న ఎర్నింగ్ మొత్తం చేంజ్ చేస్తున్నారు సిటీ మొత్తం ఒకటే రేట్ కార్డ్ కావాలి ఎఫ్ఎం ని చేంజ్ చేయాలి. సమ్మె ఆగిన వెంటనే సమ్మె చేస్తున్న రైడర్స్ ఎవరైతే ఉన్నారో వాళ్ళ ఐడీస్ బ్లాక్ చేస్తామని బెదిరిస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం సిటీలో ఉన్న ఎఫ్ఎం 5 డేస్ గురించి ఏం ఆలోచించకుండా మొత్తం కంపెనీకి ఫేవర్ గా ఉండే రైడర్ లోని టార్చర్ చేస్తున్నారు. చిన్నచిన్న కారణాలు చూపి రెండు మూడు సంవత్సరాల సీనియార్టీ ఉన్న రైడర్స్ ని కూడా వాళ్ళ ఐడిసి బ్లాక్ చేసి కావాలని టార్గెట్ చేసి వాళ్ళని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఈరోజు ప్రెస్క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వాళ్లకి మా బాధని తెలియపరచుకోవడమైనది మాకు సహకరించినందుకు ప్రెస్ క్లబ్ వారికి ధన్యవాదాలు. అలాగే రీసెంట్ గా ఖమ్మంలో వచ్చిన వరదల కారణంగా అంత పెద్ద వరదలు వచ్చినా ఖమ్మంలో కొంతమంది డీఈసీ ప్రాణాలకు తెగించి మరీ డ్యూటీ చేశారు అట్లాంటి వాళ్ళ ఐడిస్ చేసిన ఆర్డర్లు కూడా డబ్బులు సరిగ్గా ఇవ్వలేదు యాజమాన్యం పెనాల్టీ ల మీద పెనాల్టీలు వేసింది ఆర్డర్ కానీ ఐడి ల మీద ఆ పెనాల్టీలు ఎందుకు వేసింది అది కంపెనీకే తెలియాలి. అలాగే సిటీలో గత మూడు నాలుగు ఐదు సంవత్సరాల నుంచి చేసే రైడర్స్ అందరూ కంటిన్యూగా డ్యూటీ




చేస్తున్న కాని వాళ్ళందర్నీ తీసేసి కొత్త వాళ్ళని పెట్టుకొని స్విగ్గిని రన్ చేయాలని అడ్డగోలుకు హైరింగ్ ఇస్తుంది ఇప్పుడు ఉన్న రైడర్స్ కి ఆర్డర్లు లేని సందర్భంలో కూడా కొత్త రైడర్ అనే రిక్రూట్ చేసుకొని 100 మందికి పైగా రిక్రూట్ చేసుకొని వాళ్ళతోనే స్విగ్గిని నడిపించాలని యాజమాన్యం చూస్తోంది పాత రైడర్స్ అన్ని బ్లాక్ చేయాలని యాజమాన్యం ట్రై చేస్తుంది. ఒక్కొక్క రైడర్ రోజుకి 16 17 గంటలు డ్యూటీ చేసినా గాని 500 600 ఇన్కమ్ తోనే ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. ఈ ప్రాబ్లమ్స్ అన్ని ఇదేవిధంగా సిటీలో కొనసాగితే గనక ధర్నా చౌక్ లో కూర్చొని ధర్నా చేయడానికి కూడా స్విగ్గి రైడర్స్ అనేది వెనకాడ లేదని తెలియజేస్తున్నాము. జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆందోళనలు చేస్తామని తెలియజేసుకుంటున్నాము. స్విగ్గి యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు కృష్ణ అవినాష్ రమేష్ సురేష్ ఆరిఫ్ కోటేష్ కోటేష్ పాల్గొన్నారు

# ఇందిరా మహిళా డైరీ నిసందర్శించి పాల అమ్మకాల వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్







## డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 24.**

ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు.పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని,ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను,పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యాబోధనకూడాజరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నార

# ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ చేప పిల్లలను నాణ్యతతో తీసుకోవాలి

## కాట కుమారస్వామి ముదిరాజ్ మహాసభ వరంగల్ యూత్ కన్వీనర్





**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో , చేప పిల్లల పంపిణీ గత సంవత్సరం ముదిరాజులకు గత ప్రభుత్వ టెండర్లు 25 ఎంఎం పిల్లలు పంపిణీ చేశారు ప్రశ్నించిన నాపై అక్రమ కేసులు పెడతామని బెదిరించిన వారిపై గతంలో కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ మత్స్యశాఖ కార్యాలయంయందు కంప్లీట్ చేయడం జరిగిందిదానిపై అనేక వినతి పత్రాలు కేసులు వేసాం ముదిరాజులనుఆర్థికంగా కల్తి చాపలతో నష్టపోయాం బురక చాపలు తో అనేక నష్టాల పాలై తన జీవనాధారం కులవృత్తులపై ఆధారపడుతున్న వారిపై అనేక తీరని నష్టం జరిగింది ప్రస్తుత ప్రభుత్వం మనకు సబ్సిడీ అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అవినీతి జరగకుండా చూసుకోవాల్సింది ప్రతి పౌరుని హక్కు,మండల అధికారులు ఎంపీడీఓ సమక్షంలో చేప పిల్లలు పంపాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని ఏమైనా అవకతవకలు జరుగుతే పూర్తి బాధ్యత ప్రభుత్వాకి తెలియపరచాల్సిన బాధ్యత ఈరోజు మత్స్యశాఖ డీఎఫ్ఓ ,కి ఫోన్ చేసి టెండర్ సైజు పిల్ల ఎంత పరిమాణం ఉండాలి మేడం అని అడగగా తను వివరాలిస్తూ టెండర్ రెండు రకాలుగా వేశారు కుంటలకు రిజర్వాయర్ ప్లస్ పెద్ద చెరువులకు 80%ఎఎ%(1 రూపాయి 50 పైసలు) సైజు ఉండాలి చిన్న కుంటలకు 35 %ఎఎ% సైజు( 65 పైసలు ఉండాలి) అంతకన్నా తక్కువ ఉన్నట్లయితే తీసుకోకండి ప్రభుత్వాన్ని బదనం చేయకండి అని తను వదలయిస్తూ అవగాహనగా మీ దగ్గరలో స్కేల్ సహాయంతో కొలమానం చేసుకోండి అంటూ వివరణ ఇచ్చారు ఈ సందర్భంగా కాట కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మనకు కేటాయించిన పూర్తి సబ్సిడీ చేప పిల్లలను తీసుకోవాలి గతంలో మోసపోకుండా స్కేల్ పరిణామంతో లెక్క చూసుకోవాలి ముఖ్యంగా బుర్కక చేపలు గమనించి తీసుకోవాల్సిన బాధ్యత మన ముదిరాజులది మన ఐక్యత లోపం వలన ఇలా మోసం చేస్తూ ఉన్నారు ఇకనైనా ముదిరాజులు తమ యొక్క బాధ్యతగా ప్రశ్నించి చేపలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది

# ఐసీయూ అవస్థలో ఉన్న రియల్ ఎస్టేట్స్ రంగాన్ని ముఖ్యమంత్రి ఆదుకోవాలి !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 25**

అక్టోబర్ 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో రియల్ ఎస్టేట్స్ రంగము గురించి చర్చ జరగాలి. బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో, రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అన్సార్ హుస్సేన్ కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని వార్తాపత్రికలలో హెచ్ఎండిఏ అధికారులు 532 గ్రామ పంచాయతీ లేఔట్స్ ను నిషేధిస్తున్నట్లు వార్తలువచ్చాయి వాటిపై ప్రభుత్వము స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉన్నదిఅని చెప్పారు. గత 30 నుండి 40 సంవత్సరాల కింద చేసిన గ్రామపంచాయతీ లేఔట్స్ ను ఏ విధంగా నిషేధిస్తారని ప్రశ్నించారు. హెచ్ఎండిఏ పుట్టక ముందు నుండి గ్రామపంచాయతీ లేఔట్స్ ఉన్నాయని అలాంటి గ్రామపంచాయతీ లేఔట్స్ పై హెచ్ఎండిఏ ఏ విధంగా నిషేధిస్తుంది. హెచ్ఎండిఏ కు ఆ అధికారం ఎక్కడిది అని ఆయన అన్నారు 2007 నుండి 2012 సంవత్సరములో యల్లారెస్ బి ఆర్ ఎస్, స్కీం ల ద్వారా ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని అలాంటి రెగ్యులరైజ్ చేసిన కాగితాలు చిత్తుకాగితాలేనా అని ప్రభుత్వాన్ని కోరారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్,బి ఆర్ ఎస్ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఇప్పటి ప్రభుత్వము ఆ హామీని అమలు చేయక ఎల్ఆర్ఎస్ బి ఆర్ ఎస్ పేరుతో పేద ప్రజలపై భారము మోపడం సరికాదన్నారు. ప్రభుత్వం కేవలం 100 నుండి 200 చదరపు గజముల ప్లాట్లకు కేవలం 5000/-రూపాయలు చాలన్ల రూపంలో తీసుకొని ప్లాట్లను రెగ్యులరైజ్ చేసి పేద మరియు సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి ఇది నిజమైన ప్రజాప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ లేఔట్స్ పై మిగిలి ఉన్న ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ ప్రారంభించి చిన్నా మధ్యతరగతి రియాల్టర్లను ఆదుకోని చూపించాలని కోరారు. ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ రంగం ద్వారా దాదాపు 22 నుంచి 25 శాతం ఆదాయం సమకూరుతుంది కాబట్టి ఈ రంగంపై దృష్టి సాధించాలని కోరారు. హైడ్రా విషయంలో పేద మరియు మధ్యతరగతి ప్రజల్లో భయాందోళనలు నెల కొన్ని ఉన్నాయని పేద ప్రజలు ఎంతో భయాందోళనకు గురవుతున్నారని వారికి నష్టం జరిగితే సహించేది లేదని తెలిపారు. పై సమస్యలపై వెంటనే స్పందించాలని లేనియెడల మా కార్యచరణను ప్రకటించి ప్రజలు చిన్నచిన్న రియాల్టర్లు మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లా సంక్షేమం కొరకు ఎంతటి పోరాటం చేయడానికి అయినా బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందరూ ముందు ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ రియల్ ఎస్టేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అహమ్మద్ అలీ , జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ , పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు , భాను ప్రతాప్ , చికిరాల శ్రీనివాస్ , తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పోలీస్ విధుల్లో పని చేసిన చేస్తున్న

## 1984 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆత్మీయ కలయిక

**ఖమ్మం.తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 24**

ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎంపికైన1984 బ్యాచ్ కానిస్టేబుళ్లు నగరంలోని ప్రవేటు హెటల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో కానిస్టేబుల్స్‌గా ఉద్యోగం ప్రారంభించి హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ హెూదాల్లో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్న వీరందరనీ తోటి సహచరుల ప్రోద్భలంతో నాలుగు దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై కలిసి ఆత్మీయ కలయిక ద్వారా కలుసుకుని ఆనందంగా గడి పీ వారి వారు గత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోష ఆనందంతో . గడిపిన105 మంది సివిల్ కానిస్టేబుల్స్ బ్యాచ్ లో ప్రస్తుతం 41 మంది సర్వీసులో ఉండగా, 39 మంది ఉద్యోగ విరమణ పొందగా 25 మంది చనిపోయారు. ఆత్మీయులంతా చాలా కాలం తరువాత కుటుంబాలతో కలసి సేద తీరారు. ఈ కార్యక్రమానికి చనిపోయిన వారి కుటుంబాలను సైతం ఆహ్వానించి వారిని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. గత స్మృతులు నెమరువెసుకొని ఆహ్లాదకరంగా గాడిపారు. పోలీస్ సర్వీస్ చేసుకున్న తీపి గుర్తుగా మేమంటోలు తయారు చేసుకొని ఒకరినొకరు బహుకరించుకున్నారు.మోహన్ రావు, రామచంద్రరావు, రాయప్ప, శ్రీశైలం, రహీమ్, శ్రీనివాసులు, మాదల శ్రీనివాసరావు, పూనాటి సత్యనారాయణ, ప్రత్యేక చొరవ తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మరమ్మతుల దృష్ట్యా 3 రోజులు దామరచర్ల రైల్వే గేట్ మూసివేతు

## రైల్వే అధికారులు ప్రకటన

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 23.**

గత వారం రోజుల నుండి రైల్వే పట్టాల మరమ్మతుల పనులు చేపడుతున్నట్లు ప్రజలు సహకరించాలని రైల్వే అధికారులు తెలిపారు. గురువారం విష్ణుపురం నుండి కొండ్రపోల్ రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ పనుల కారణంగా దామరచర్ల రైల్వే గేటు ను 3 రోజులు మూసివేస్తున్నట్టు రైల్వే అధికారులు ప్రకటించారు. దామరచర్ల తాళ్ల వీరప్పగూడెం ప్రయాణికులు యాదాద్రి థర్మల్ విద్యుత్ కార్మికులు అధికారులు సహకరించాలని ఈ 3 రోజులు వాడపల్లి ఆర్టిఏ చెక్ పోస్టు వయా ఇరికిగూడెం మీదుగా వెళ్లాలని కోరారు.




# సరిహద్దు రాష్ట్రాల నుంచి మహారాష్ట్రకు డబ్బులు

## శివసేన నాయకుడి ఆరోపణలను ట్వీట్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక సరిహద్దులను మూసేయాలని, భద్రతను కట్టుదిట్టం చేయాలని శివసేన నాయకుడు కిరణ్ పావస్కర్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక నుంచి మహారాష్ట్రకు వందల కోట్ల నగదును తరలించే అవకాశం ఉందని కిరణ్ పేర్కొన్నారు. ఈ నగదును మహా వికాస్ అఘాడీకి ఖర్చు పెట్టే అవకాశం ఉందని తెలిపారు. కిరణ్ లేవనెత్తిన అంశం జాతీయ మీడియాలో ప్రచురితం అయింది. ఈ వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ



అంశంపై కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారిందని ధ్వజమెత్తారు. ఆర్ఆర్ ట్యాక్స్ నుంచి హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికలకు నిధులు సమకూర్చుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కీలకమైన నిర్ణయం

## సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు

**హైదరాబాద్,అక్టోబర్24(ఆర్ఎన్ఎ):**

తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగ దారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు.

# కోటేశ్వరి వివాహానికి 50 కేజీల బియ్యం పట్టు చీర అందించిన సామాజికవేత్త ఘని షాహీద్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 26.**

దామరచర్ల మండల కేంద్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఘని సేవాసమితి నిరంతరం సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఘని సేవా సమితి వ్యవస్థాపకులు ఘని షాహిద్, జానీ భాష తెలిపారు.దామరచర్ల గ్రామంలోని కుంటి గొర్ల సైదులు యాదవ్ కుమార్తె కోటేశ్వరి వివాహ వేడుకకు ఘని పెళ్లి కానుకగా 50 కేజీల బియ్యం వధువుకి పట్టుచీరను బహుకరణగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘని సేవా సమితి మండల కేంద్రంలోని ప్రజలకు కుల మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఘని షహీద్ సేవా సమితి కార్యవర్గ సభ్యులు సందాల సదానందం కుంటి గోర్ల సైదులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత మన అందరిదీ: జిల్లా యువజన అధికారి ఐజయ్య

**దోమ అక్టోబర్ 25 తెలంగాణ సమాజం రిపోర్టర్**

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా యువజన అధికారి ఐజయ్య అన్నారు దోమ మండలంలోని మోత్కూర్, దిర్సంపల్లి మరియు దోమగ్రామపంచాయతీ పరిధిలోని నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ పై అవగాహన సదస్సు యువతి యువకులకు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి శ్రీ ఐజయ్య గారు మాట్లాడుతూ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేయాలని మరియు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని ప్రతి ఆదివారము యువత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మీ గ్రామాలను శుభ్రపరచడం ముందుకు రావాలని మరియు సోషల్ సర్వీస్ లో పాల్గొనాలని సూచించారు. మరియు గ్రామంలోని ప్లాస్టిక్ సేకరణ చేయడం జరిగినది. యువతి యువకులకు మై భారత్ ఈవెంట్ డైరీ, టోపీ మరియు పెన్నులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, ఎంపీ ఓ సోమలింగం, నెహ్రూ యువ కేంద్ర అకౌంటెంట్ సాయి కృష్ణ, అందరు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది మరియు యువతీ యువకులు పాల్గొనినారు.






# పెద్దెమ్ముంతల్ గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి

**పరిగి అక్టోబర్ 25 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో తిరుమల నాతో స్వామి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ గారు, పూడూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి , పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు , బిజెపి యువ నాయకులు ప్రకాష్ , అజయ్ కుమార్ , నరసింహ , మహేష్ , తదితరులు పాల్గొనడం జరిగింది



# ప్రజలు, రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే

**ఒకటి రెండేల్లు జైలులో ఉండడానికిఇ వెనకాడం**

**కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలసికేసులు పెట్టాలి**

**రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి**

**ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు**

**ఆదిలాబాద్,అక్టోబర్24**

**(తెలంగాణ సమాజం):**



ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెల్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# మున్సిపల్ కార్యకలాపాల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**నగరపాలకసంస్థ అధికారులువిధులను సమర్థవంతంగానిర్వహించాలి జిల్లా కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్ శాస్త్రీయ విధానంప్రకారండి**

**విజన్లకు పారిశుద్ధ్య సిబ్బంది కేటాయింపు కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి కార్పోరేషన్ లో కొత్తగా ఒక అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు పన్ను వసూళ్ల అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలి**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 24**

మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ లో నగరపాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రైయిన్ల మరమ్మత్తు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూనగరంలో డివిజన్ వారీగా కేటాయించిన పారిశుధ్య సిబ్బంది, ఎక్కువగా పారిశుధ్య ఇబ్బందులు వచ్చే డివిజన్, చెత్త తరలింపు చర్యలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పద్ధతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి డివిజన్ కు కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయి తనిఖీ సమయంలో తప్పనిసరిగా ఉండాలని, వారి హాజరు 95 శాతం పైగా ఉండాలని కలెక్టర్ అన్నారు.పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించాలని,పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటికి చెత్త బండి ఎప్పుడు వస్తుంది అనే షెడ్యూల్ తయారు చేయాలని,పారిశుధ్య సమస్యల కోసం సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ తో ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సానుకూలంగా, మర్యాదతో స్పందించే విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి నెల రోజులలో పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేయాలని అన్నారు. నగరం నగరపాలక సంస్థ పరిధిలో జ్యూస్ షాపులు,హోటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను, హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో 20 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన తేవాలని, నిబంధనల మేరకు ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందించాలని, వారి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తే పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు.టౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, పునాదుల దశ, స్లాబ్ దశ, నిర్మాణం పూర్తయిన అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు డిస్ప్లే చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు, కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని,ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి కేటాయింపులుచేయవద్దని అన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ముందుగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, హోర్డింగ్ బోర్డుల ముద్రణ వ్యాపారులకు కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎక్కడ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించడానికి వీలులేదని స్పష్టమైన ఆదేశాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.టౌన్ ప్లానింగ్ విభాగం మానవత్వంతో పని చేయాలని,ఎక్కడ నోటీసులు ఇవ్వకుండా ఎటువంటి కూల్చివేతలకు పాల్పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అన్నారు. అక్రమ భారీ నిర్మాణాలు నిర్మించే సమయంలో ఆపకుండా ఏం చేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ పరిధిలో మరో అక్రమ కట్టడం జరిగితే సిబ్బంది పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని అన్నారు. రెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ సమీక్షిస్తూఅక్రమ హోర్డింగులు, ఫ్లెక్సీలపై భారీగా ఫైన్ విధించాలని కలెక్టర్ తెలిపారు.కార్పోరేషన్ పరిధిలో వసూళ్లు చేస్తున్న ఆస్తి పన్ను విలువ అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు.కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, మునిసిపల్ ఇఇ క్రిష్ణలాల్, ఏ.సి.పి. వసుంధర, పర్యవేక్షకులు విజయానంద్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, సి సెక్షన్ పర్యవేక్షకులు కె. శ్రీనివాస రావు, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, అకౌంట్స్, మెప్మా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కెనడా ప్రధాని ట్రూడోపై అసంతృప్తి జ్వాల


**వివాదమవుతున్న పలు నిర్ణయాలు**

**సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిరసన గళం**

**వచ్చే ఎన్నికల్లో విజయం అనుమానమన్న సర్వే**

**న్యూఢిల్లీ,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటనలు దేశంలో తీవ్ర అసంతృప్తిని కలుగ చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వ్యతిరేక వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అందుకే ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్‌డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు. ట్రూడో రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయపడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. చాలాకాలం లిబరల్స్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్‌డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటీవ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చ్ సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటీవ్‌లకు ఉండగా.. లిబరల్స్‌కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్‌కు 21శాతం మంది సానుకూలంగా ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమవద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇదిలావుంటే వలసల నియంత్రణకు కెనడా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశంలోకి అనుమతించే వలసదారుల సంఖ్యను భారీగా తగ్గించేందుకు సిద్ధమైంది. మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాల ప్రకారం.. 2024లో 4,85,000 మందిని శాశ్వత నివాసితులుగా కెనడా గుర్తించింది. అయితే, 2025లో ఈ సంఖ్య 3,80,000లకు మాత్రమే పరిమితం చేసింది. 2027 నాటికి 3,65,000 మందికి మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నాం. కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకురానున్నాం. నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో వెల్లడించాల్సి ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో చేపట్టిన సర్వేల్లో ట్రూడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం వెనకంజలో ఉంది. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగిపోతుండటంతో పాటు, దేశీయంగా ఇళ్ల కొరత విపరీతంగా ఉంది. దీంతో అధికార ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఇటీవల విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు, వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లు ప్రకటించింది. తాజాగా వలసదారుల సంఖ్యను తగ్గించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మారుతి కిరణ్

**పరిగి అక్టోబర్ 25 తెలంగాణ సమాజం రిపోర్టర్**

పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరిగి అసెంబ్లీ బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ శివ రాజు , బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి , బిజెపి సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య పాల్గొన్నారు మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు మెంబెర్ లను,సర్పంచ్ లను, ఎంపిటిసి లను గెలుపుంచుకోవాలని అన్నారు.

ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం స్వీకరించి నరేంద్రమోధీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ముగుస్తుంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి ఈరోజు వ్యాపారస్తులు రైతులు పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వ తీసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నక్కల్ వెంకటయ్య , బోయని భీమయ్య ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామచంద్రయ్య , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్ , జిల్లా మహిళా మోర్చా నాయకురాలు వాణి , జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం , చింతలపల్లి వెంకటయ్య , బిజెపి టౌన్ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి , బిజెపి పరిగి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కన్నె దస్తయ్య , పరిగి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పి నర్సింలు , దోమ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సుభాష్ , చౌడపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసన్న , బిజెపి సీనియర్ నాయకులు కంచి గంగాపురి , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు భీమయ్య ముదిరాజ్ , భీమయ్య , నగేష్ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆంజనేయులు , పరిగి పట్టణ కోశాధికారి జైశ్రీరామ్ , బిజెపి యువ నాయకులు ప్రకాష్ , నరసింహ , శివకుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు






# ఇన్ని లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి

**విలువలు లేని వారు సమాజానికి చేటు జగన్**

**ఆస్తుల వ్యవహారంపై చంద్రబాబు మండిపాటు**

**అమరావతి,అక్టోబర్24**

**(తెలంగాణ సమాజం):**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరోసారి ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. తండ్రి సంపాదించిన ఆస్తి ఆయన భార్యకు రాదా అని ప్రశ్నించారు. 2004లో జగన్ ఆదాయం ఎంత..ఇవన్నీ ఎక్కడినుంచి వచ్చాయి ఈ లక్షల కోట్లు అని నిలదీశారు. ఇలాంటి వారితో రాజకీయం చేయలంటే సిగ్గుగా ఉందని విమర్శించారు. వంకర రాజకీయాలు, చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. విలువలు లేని మనుషులు సమాజానికి చేటని విమర్శలు చేశారు. ప్రభుత్వంలో ఉండగా ఎప్పుడైనా ఇచ్చారా ప్రజలను ఆదుకున్నారా అని అడిగారు.. ఇప్పుడేమో రూ. 10లక్షలు ఇచ్చే శక్తి ఇప్పుడు వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ దగ్గర ఉన్న డబ్బు ప్రజలకు ఇవ్వాలని.. అలా అయినా అవినీతి డబ్బు ప్రజలకు చేరుతుందని అన్నారు. ఐదేళ్లు ఇంట్లో నుంచి తనను బయటకు రానివ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు తిడుతున్నారుగా వారిని ఆపాలంటే ఎంత సేపు ఒక్కనిముషమని వార్నింగ్ ఇచ్చారు. విలువలు లేని రాజకీయం చేసి అందులో హీరోయిజం చేయాలనుకుంటే ఇక కలేనని విమర్శించారు..ఆస్తిలో వాటా ఇవ్వనంటూ తల్లి, చెల్లిని జగన్ రోడ్డుపైకి లాగారు. మమ్మల్ని నిందిస్తూ జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ లాంటి వ్యక్తులతో రాజకీయాలు చేస్తాననుకోలేదు. ఆస్తిలో వాటా ఇవ్వాలంటే జగన్‌ను విమర్శించకూడదని షరతు పెట్టారు. ఇలాంటి వారితో రాజకీయం చేయాలంటే సిగ్గనిపిస్తోంది. వైకాపాలో ఉన్నామని చెప్పుకొనేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గుపడుతున్నారు. జగన్ ప్రభుత్వం దాచిపెట్టిన చీకటి జీవోలపై విచారణ జరిపిస్తాం. చీకటి జీవోల్లోని అక్రమాలు నిగ్గుతేల్చి గత తప్పిదాలు సరిదిద్దుతాం' అని సీఎం తెలిపారు.

# పి ఎం విశ్వకర్మ ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రను అందరూ ఉపయోగించుకోవాలి

**-వాకిటి ఆంజనేయులు డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ నాగర్ కర్నూల్**

**నాగర్ కర్నూల్ (తెలంగాణ సమాజం ప్రతినిధి) అక్టోబర్ 24**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ ప్రధానమంత్రి కౌశల్ కేంద్రాలను మీసేవ సెంటర్లో అందుబాటులో ఉంది ప్రతి ఒక్కరూ యొక్కస్కీమునుఉపయోగించుకోవాలని తెలియజేస్తున్నాం ఫ్రీ స్కిల్ డెవలప్మెంట్ కోర్సెస్ విత్ ప్లేస్మెంట్ అసిస్టెంట్ మత్స్య సహకార సంఘం సభ్యులు తెలుగు జాతి బిడ్డలు పురుషులు స్త్రీలు ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసు గలవారు ఈ స్కీంకు అర్హులు మీ దగ్గరలో ఉన్న మీసేవ సి ఎస్ సి సెంటర్ కు వెళ్లి అప్లై చేసుకోండి ఒక లక్ష రూపాయలు లోన్ వస్తుంది, 8 రోజులు ట్రైనింగ్ ఇస్తారు రోజుకు 1000 రూపాయలు ఇస్తారు నీ వృత్తికి సంబంధించిన పనిముట్లు ఇస్తారు మంచి జాబ్ దొరకటానికి అవకాశం ఉంది ప్రతి ఒక్కరూఈసదవకాశాన్ని ఉపయోగించుకోని అందిపుచ్చుకోవాలని కోరుచున్నాను.కావలసిన డాక్యుమెంట్ 1అకాడమిక్ సర్టిఫికెట్- జిరాక్స్ 2 ఆధార్ కార్డు కలర్ జిరాక్స్ 3 ఫస్ట్ పేజ్ ఆఫ్ బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ జిరాక్స్4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రఫీ - 2 అప్లై చేసుకుంటారని కోరుతున్నాను



# అసైన్ మెంట్ భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**( కులకచర్ల : తెలంగాణ సమాజం : అక్టోబర్ :24.)**

రైతులకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్మాస్ ఖాన్ పేట్ గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ తో కలిసి రైతుల సమస్యలను అసైన్మెంట్ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా మీ దగ్గరకే వచ్చి సమష్యలను పరిస్కరిస్తామన్నారు. అసైన్ మెంట్ భూముల రైతులు ఎటువంటి తొందరపాటు పడకుండా తహసీల్దార్ మరియు ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని ఆయన అన్నారు. అసైన్ మెంటు భూములకు సంబంధించి ప్రభుత్వం నుండి ఇచ్చే కాగిత పత్రం మీ చేతిలో ఉంటె మీకు ఎటువంటి భయం లేకుండా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే రైతు భీమా, రైతు భరోసా అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, మీ వారసత్వానికి మీ ఆస్థి చెందుతుందని అన్నారు.మీ సమస్యలను పరిష్కరించడానికి ఎవరెవరు, ఎన్ని గ్రూపులను ఏర్పాటు చేయాలో ప్రణాళిక తయారు చేస్తామన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం భూములను సరి చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర,ఏడి సర్వే ల్యాండ్ రాంరెడ్డి, సంబంధిత అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ఆస్తులపై ప్రేమతో బంధాలు..అనుబంధాలు మార్చారు

**జగన్ బెయిల్ రద్దుకు కుట్ర ఓ పచ్చి అబద్ధం**

**షేర్లను ఎప్పుడైనా బదిలీ చేసుకునే అధికారం**

**జగన్ వ్యవహారంపై షర్మిల ఘాటు సమాధానం**



**అమరావతి,అక్టోబర్24 (తెలంగాణ సమాజం):**

చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్ అని వ్యాఖ్యానించారు. ఆస్తుల వ్యవహారంలో ఆమె.. జగన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలను మార్చారు. కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారు. ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారు కానీ వాస్తవం కాదు. ఈడీ కేసులు, బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారు. సరస్వతి కంపెనీ షేర్లను ఈడీ అటాచ్ చేయలేదు. రూ.32 కోట్ల విలువైన కంపెనీ భూమిని ఈడీ అటాచ్ చేసింది. కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదు. ఏ సమయంలోనైనా షేర్లను బదిలీ చేసుకోవచ్చు. ఏ కంపెనీ ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేసినా.. షేర్ల బదిలీని ఆపలేదు. 2016లో ఈడీ అటాచ్ చేసినందున షేర్ల బదిలీ చేయకూడదని జగన్ వాదిస్తున్నారు. షేర్లు బదిలీ చేస్తే బెయిల్ రద్దవుతుందని వాదిస్తున్నారు. 2019లో 100శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై సంతకం ఎలా చేశారు. అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో క్లాసిక్, సండూరు షేర్ల కొనుగోలుకు ఎలా అనుమతి ఇచ్చారు? షేర్లను రూ.42 కోట్లకు కొనుగోలుకు తల్లికి ఎలా అనుమతి ఇచ్చారు? అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో జగన్, అతని భార్య షేర్లను తల్లి గిఫ్ట్‌డీడ్ ఎలా ఇచ్చారు? అని షర్మిల ప్రశ్నించారు. ఇటీవల జగన్ ఓడాక ఈ ప్రాజెక్టును వదులుకోవడం ఇష్టం లేదు. భారతి సిమెంట్స్ బ్యానర్ కింద సరస్వతి సిమెంట్ చేపట్టాలని యత్నం. అందుకే ఇప్పుడు ఈడీ అటాచ్ అంశాన్ని లేవనెత్తారు. షేర్లు బదిలీ చేయలేమని జగన్ చెబుతున్నారు. కంపెనీ భూమి తప్ప షేర్లు అటాచ్ చేయనందున షేర్లు బదిలీ చేయవచ్చని వివరించారు.

# విద్య కమిషన్ నెంబర్ వెంకటేష్ కు గణ సన్మానం

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 24**

తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యునిగా నియమితులైన చారగొండ వెంకటేష్ ను బిసి జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్. వెంకటేష్ ను ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన స్వగృహంలో కలిసి చాలువ తొ సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన చారగొండ వెంకటేష్ కు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని నాగేష్ గౌడు అన్నారు





# విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్,అక్టోబర్24(తెలంగాణ సమాజం):**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు విద్యార్థి దశ నుంచే అలవాటు చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేడుకల్లో భాగంగా మాదాపూర్ శిల్పకళా వేదికపై ఇంటర్నేషనల్ స్కూల్ షేక్‌పేట్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ చిన్నారులు ఫోన్లలకు అలవాటు పడి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వారిని వాటికి దురంగా ఉంచాలన్నారు. చిన్నారులకు ఏం నేర్పిస్తామో వాటినే అలవాటు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కాకర్ల సుబ్బారావు వైద్య రంగంలో చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు నాటికను ప్రదర్శించారు.

## ఓ సందేశం ఇవ్వాలన్నదే మా తపన

## అందుకే మా చిత్రానికి టాక్సిస్ అని పెట్టాం: యశ్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్‌ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు. పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించు కున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా అని యశ్ చెప్పారు. దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు. ఆమెకు సినిమా అంటే ప్యాషనని.. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయని వెల్లడించారు. ఆ హీరోయిన్ల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ నటి తారా సుతారియా ఇందులో భాగమయ్యారంటూ జరిగిన ప్రచారాన్ని తాజాగా ఆమె ఖండించారు. కథానాయికలుగా నలుగురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మొదట సాయిపల్లవి పేరు బయటకురాగా.. ఆ తర్వాత కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీల పేర్లు వైరలయ్యాయి. ఈవిషయంలో అధికారిక ప్రకటన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.




## పుష్ప-2 విడుదల తేదీ ప్రకటన

### డిసెంబర్ 5న విడుదల చేయాలని నిర్ణయం

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ గురువారం మీడియా ముందుకు వచ్చారు. సినిమా చిత్రీకరణకు సంబంధించిన విషయాలతోపాటు, రిలీజ్ డేట్ గురించి మాట్లాడారు. అభిమానుల కోరిక మేరకు అనుకున్న డేట్ డిసెంబర్ 6 కంటే ఒక రోజు ముందే డిసెంబర్ 5 దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుకుమార్ - అల్లు అర్జున్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. రష్మిక కథానాయిక. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మితమైంది. ఎన్నో అంచనాల మధ్య 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' తీర్చిదిద్దారు. కూలీగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన పుష్పరాజ్.. ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి ఎలా వెళ్లాడనే ఆసక్తికర అంశాలతో 'పుష్ప ది రైజ్' చిత్రీకరించారు. ఆ తర్వాత అతడికి ఎదురైన ఇబ్బందులు ఏమిటి? వాటిని ఎలా ఎదుర్కొన్నాడు? అనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. రిలీజ్ డేట్ ప్రకటించడంతో త్వరగా చిత్రనిర్మాణం పూర్తి చేసే పనిలో పడ్డారు.




## అనుకోకుండా వచ్చి.. అగ్ర నటుడిని అయ్యా

### చిత్ర పరిశ్రమకు ఎంట్రీపై సూర్య వెల్లడి



భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో సూర్య. ఆయన సినిమా వస్తుందంటే కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ సందడి నెలకొంటుంది. ఈ స్టార్ హీరో చిత్ర పరిశ్రమ ఎంట్రీకి సంబంధించి గల కారణాన్ని వివరించారు. తన తల్లి తీసుకున్న బ్యాంక్‌లోన్ తీర్చాలని పరిశ్రమకు వచ్చినట్లు వెల్లడించారు. చదువు అయిపోగానే ఓ గార్మెంట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు రూ.750 ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత నెలకు రూ.8000 చేశారు. ఏదో ఒకరోజు సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నాను. ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఆ సమయంలో మా నాన్నకు తెలియకుండా అమ్మ బ్యాంక్‌లో రూ.25వేలు లోన్ తీసుకున్నట్లు నాతో చెప్పింది. ఆలోన్ తీర్చడం కోసమే మణిరత్నం సినిమాలో అవకాశం రాగానే అంగీకరించా. నేను చిత్రపరిశ్రమలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు. మా అమ్మకు రూ.25వేలు ఇచ్చేసి.. 'మీ లోన్ అయిపోయింది. ఇక బాధపడొద్దు' అని చెప్పేద్దామనుకున్నా.. దాని కోసం నా కెరీర్ ప్రారంభించా.. ఇప్పుడు సూర్యగా ఇంతమంది అభిమానులను సొంతం చేసుకున్నా అని సూర్య చెప్పారు. 1997లో విడుదలైన ఓ నెర్రుక్కు నెర్ అనే తమిళ సినిమా ద్వారా సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. వసంత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను మణిరత్నం నిర్మించారు. ఇందులో విజయ్ హీరోగా నటించగా సూర్య కీలకపాత్రలో కనిపించారు. ఈ చిత్రం తర్వాత సూర్య వరుస అవకాశాలు అందుకొని స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం సూర్య నటించిన 'కంగువా' విడుదలకు సిద్ధంగా ఉంది. శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం గురించి సూర్య మాట్లాడుతూ.. 'కంగువా' స్క్రిప్టును డైరెక్టర్ శివ చెప్పినప్పుడే నేను కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టబోతున్నా అని అనిపించింది. లార్జర్ దేన్ లైఫ్ 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి 2898 ఏడీ'లాంటి సినిమాలు ఇప్పటికే చూశాం. ఆ విషయంలో కోలీవుడ్‌లో 'కంగువా'తో మేం తొలి అడుగేశాం అనుకుంటున్నా. తమిళ్‌లో ఇప్పటివరకూ ఇలాంటి సినిమా రాలేదు' అని తెలిపారు.

## గంగమ్మ జాతర హైలెట్ అవుతుంది

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పుష్ప ది రూల్'. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. పుష్ప నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ మాట్లాడుతూ.. సినిమాకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నాడు. అల్లు అర్జున్ ఈ సినిమా కోసం గత 2 ఏండ్ల నుంచి పగలు రాత్రి అని తేడా లేకుండా ఎంతో కష్టపడి పని చేశాడు. అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ మూవీ అవుతుంది. ఇది కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమాలో గంగమ్మ జాతర ఎపిసోడ్ దాదాపు 35 రోజుల పాటు జరిగింది. ఈ మూవీలోనే బెస్ట్ మాస్టర్ పీస్ ఎపిసోడ్ అవుతుంది. అలాగే పుష్ప 2 షూటింగ్ ఐటెం సాంగ్‌తో సహా నవంబర్ 5వ తారీఖుకి పూర్తవుతుంది. ఆ నమ్మకంతోనే మొదట ప్రకటించినదానికంటే ఒకరోజు ముందుగా డిసెంబర్ 5 రిలీజ్ అని ప్రకటించాం అంటూ నిర్మాత తెలిపాడు.




## వార్-2లో మరో స్టార్ షారూఖ్

### అంటూ..వార్తలు

మంచి కథ అయితే చాలు ఏ భాష సినిమాపైనా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. దానికి తగట్టే హీరోలు కూడా కథలు, కాంబినేషన్‌లు ఎంపిక చేసుకుంటున్నారు. మల్టీస్టారర్‌కు కొత్త డెఫినేషన్ ఇస్తున్నారు. టాలీవుడ్ హీరో బాలీవుడ్ స్టార్‌తో కలిసి సినిమా చేయడం, దానికి పాన్ ఇండియా ఇమేజ్ రావడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. మల్టీస్టారర్స్‌లో కూడా కొన్ని కాంబోలు అబ్బా ఏం కాంబినేషన్‌రా అనిపిస్తాయి. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా అవుతుంటాయి. అలాంటి కలయికే ఎన్టీఆర్(ఔబిస) - హృతిక్ రోషన్ ఊసతిబిరతీ ఖీనీబరజీని). వీరిద్దరూ కలిసి 'వార్ 2'లో కలిసి నటిస్తున్న సంగతి తెలిసిందే. 'దేవర' తరవాత ఈ సినిమా కోసం కాల్షీట్లు కేటాయించాడు తారక్. కొన్నాళ్ల క్రితం 'వార్-2'కి సంబంధించిన కొంత చిత్రీకరణ జరిగింది. ఇప్పుడు మరో షెడ్యూల్ మొదలైంది. ఎన్టీఆర్, హృతిక్ లపై యాక్షన్ దృశ్యాలతోపాటు ఓ పాటను తెరకెక్కించనున్నారని సమాచారం. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో షారుక్ ఖాన్ కూడా నటించబోతున్నాడని ముంబై మీడియా చెబుతున్నాయి. ఇందులో షారుఖ్ ఓ యాక్షన్ ఎపిసోడ్ లో కనిపిస్తారని, 'పఠాన్' సినిమాలో కనిపించిన లుక్‌లో ఉంటారని టాక్. అంతేకాదు.. ఎన్టీఆర్, హృతిక్, షారుఖ్ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. అదే నిజమైతే థియేటర్లో అభిమానులకు పూనకాలే. షారుక్‌కు గెస్ట్ రోల్ లో ఎంట్రీ ఇవ్వడం, తన అభిమానుల్ని అలరించడం బాగా సరదా. అందులో భాగంగానే ఈ గెస్ట్ రోల్ కు 'ఓకే' చేశాడని తెలుస్తోంది. ఆయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే యేడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

